సత్వర న్యాయ పరిష్కారానికి 'శాశ్వత లోక్ అదాలత్'

కడప : శాశ్వత లోక్ అదాలత్ (పిఎల్ఎ) ద్వారా ఫిర్యాదుదారులు ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా సత్వర న్యాయ పరిష్కారం పొందవచ్చని శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎపిఎస్ ఆర్‌టిసి రీజనల్ మేనేజర్ కార్యాలయ సమావేశ హాల్‌లో 'శాశ్వతలోక్ అదాలత్'పై ఆర్‌టిసి రీజనల్ మేనేజర్ కార్యాలయ అధికారులకు సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ మాట్లాడుతూ 'శాశ్వత లోక్ అదాలత్' అనే వ్యవస్థ ఇద్దరు వ్యక్తుల మధ్య వివాదానికి పరిష్కారం అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేశామన్నారు. శాశ్వత లోక్ అదాలత్ అందించే తీర్పు భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుతో సమానమన్నారు. కార్యక్రమంలో ఎపిఎస్ఆర్‌టిసి జిల్లా పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు అధికారులు పి. గోపాల్ రెడ్డి, రాము, శాశ్వత లోక్ అదాలత్ మెంబెర్స్ ఎం.వి.సుబ్బారెడ్డి, ఎం. ఆదినారాయణ, ఎపిఎస్ ఆర్‌టిసి సిబ్బంది పాల్గొన్నారు.

జడ్‌పిలో అవినీతి లొల్లి

జిల్లాలో రెవెన్యూ వ్యవస్థ పనితీరు అధ్వానంగా ఉందని, సంస్కరించని పక్షంలో వాకౌట్ చేసి వెళ్లిపోతామని హెచ్చరికల మధ్య జిల్లా పరిషత్ సమావేశం నడిచింది. జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి అధ్యక్షతన జిల్లా సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. భూములను ఆన్‌లైన్ చేయడం, సాధారణ భూములను వివాదాస్పదంగా మార్చడం, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ సస్పెన్షన్లకు గురికావడం వంటి పనితీరుతో పరాకాష్ఠకు చేరుకుందని చెప్పవచ్చు. రెవెన్యూ అధికారుల పనితీరు ఇలా ఉండగా ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేల పనితీరు సైతం పోటీ పడుతుండడం ఆందోళన కలిగిస్తోంది. జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి బద్వేల్ ఎమ్మెల్యే సుధ, ఎమ్మెల్సీ పిఆర్ మినహా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలువురు కార్పొరేషన్ డైరెక్టర్లు గైర్హాజరయ్యారు. వేంపల్లి మండలంలో టెలికాం డిపార్టుమెంట్‌కు ఇచ్చిన 50 సెంట్ల స్థలంలో 20 సెంట్లు ఖాళీగా ఉన్న నేపథ్యంలో వెనక్కు తీసుకుని ఆర్టీసీ బస్టాండుకు, జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో డిసిఇబి హాలుకు 10 సెంట్లు ఇస్తున్న తీర్మానాలను ఆమోదించడం గమనార్హం.

హాజరైన ప్రజాప్రతినిధులు

మాట్లాడుతున్న జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి

- తహశీల్దార్ల అవినీతిపై ఆగ్రహం
- భూముల ఆన్‌లైన్‌లో గోల్‌మాల్
- గండికొవ్వూరు క్వారీ రద్దుకు డిమాండ్
- స్పందన లేని సమావేశాలపై సభ్యుల మండిపాటు
- బద్వేల్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పిఆర్ మినహా ప్రజాప్రతినిధులు డుమ్మా

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లా సర్వసభ్య సమావేశం నిట్టూర్పుల, నిరసనలు, ఆగ్రహాల మధ్య సాగిపోయింది. ఎన్నడూ లేని విధంగా అధికార పార్టీ సభ్యుల్లో నైరాశ్యం నెలకొంది. రెవెన్యూ మొదలుకుని విద్య, వైద్యం, మైనింగ్, ఆర్‌అండ్‌బి, హౌసింగ్ డిపార్టుమెంట్ల చుట్టూ కేంద్రీకృతమైంది. బి.మఠం ఎంపిపి వీరనారాయణరెడ్డి మాట్లాడుతూ తహశీల్దార్ కార్యాలయాలు అవినీతికి కేరాఫ్ అడ్రెస్‌లుగా మారిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారుల అవినీతిని నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామని, మీరు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్‌ను కోరారు.. సామాన్య భూములను వివాదాస్పదంగా మార్చి తమను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మల్లేపల్లి రేషన్ డీలర్ 40 బస్తాల బియ్యం సహా దొరికిపోయి తొలగింపునకు గురయ్యారని, అటువంటి వ్యక్తిని మళ్లీ కొనసాగించడమేమిటని ప్రశ్నించారు. ఇటువంటి వివాదాస్పద తహశీల్దార్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సభ నుంచి వాకౌట్ చేస్తామని తీవ్రస్వరంతో హెచ్చరించారు. జాయింట్ కలెక్టర్ జోక్యం చేసుకుని గత తహశీల్దార్‌ను బదిలీ చేశామని పేర్కొనగా వెండిపల్లెం నుంచి బంగారుపల్లెనికి బదిలీ చేశారని, ఏమి లాభమని నిట్టూర్పులిచ్చారు. వీరపునాయునిపల్లి, కాశినాయన జడ్‌పిటిసిలు స్పందించి తహశీల్దార్ల ఇష్టారాజ్యం కారణంగా ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని, తమ తహశీల్దార్లు కూడా భూముల కేటాయింపులు, ఆన్‌లైన్ ఎక్కించడంలో అవినీతికి పాల్పడడంతో వ్యవస్థ దారుణంగా తయారైందని ఆందోళన వ్యక్తం చేశారు. చక్రాయపేట మండల పరిధిలోని అద్దాలమర్రి, మాల్లెలమడక, గండికొవ్వూరు ప్రాంతాల్లో ఫిల్టర్ల ఆధారంగా వరి పంటను సాగు చేశారని, గండికొవ్వూరు సమీపంలోని ఇసుక క్వారీలో నిబంధనల్ని ఉల్లఘించి 10 మీటర్లకుపైగా ఇసుకను తోడేయడంతో ఫిల్టర్లు ఎండిపోతున్నాయని, క్వారీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వెలిగల్లు నీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. వీరపునాయునిపల్లి సమీపంలోని జగనన్న లేఅవుట్‌కు ఇసుక కొరత ఏర్పడిందని, అతి సమీపంలోని ఇసుకను విస్మరించి, పులివెందుల ప్రాంతం నుంచి ఇసుకను రవాణా ఛార్జీలను భరించి తెచ్చుకోవాల్సి రావడంతో హౌసింగ్ పనులు భారంగా మారాయనే ఆందోళన వ్యక్తమైంది. పోరుమామిళ్ల జగనన్న కాలనీకి మట్టి, ఇసుక, రాయి కొరత ఏర్పడితుందని జడ్‌పిటిసి వాపోయారు. బి.మఠం మండలం సోమిరెడ్డిపల్లి, పలుగురాళ్లపల్లి పాఠశాలల ప్రధానో పాధ్యాయులు ఇతర రాష్ట్రాల్లో చదువుతున్న పిల్లల పేర్లను నమోదు చేసి విద్యాభ్యాసం సాగిస్తున్నట్లు చూపుతుండడంపై ఆక్షేపించారు. డిఇఒ స్పందించి డిప్యూటీ డిఇఒతో కమిటీ వేశామని, నివేదిక అందిన వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. బి.మఠం మండలంలోని ఉపాధ్యాయులు లెక్కచేయని ఎంఇఒను కలసపాడు మండలానికి డిప్యూటేషన్ వేయడమేమిటని ప్రశ్నించారు. కాశినాయన, బి.కోడూరు కెజిబివిలకు రక్షణ గోడలను ఏర్పాటు చేయడంలోని అధికారుల వైఫల్యాన్ని నిలదీశారు. వేంపల్లి హైస్కూల్ ప్రహరీ కూల్చి వేత, పెనగలూరు మండలంలోని ఎంఆర్‌పురం స్కూల్ ప్రహరీ ఏర్పాటు చేయకపోవడంతో దుర్భరంగా మారిందని సభ్యులు ఎత్తిచూపారు. ప్రజల సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో అధికారుల దృష్టికి తీసుకెళ్దామనుకుని ఫోన్‌లు చేస్తే తహశీల్దార్లు మొదలు ఆర్‌డిఒ, హౌసింగ్ పీడీ స్థాయి అధికారులు కాల్స్ తీయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం గత సమావేశం నుంచి ఆర్‌అండ్‌బి ఎస్ఇ దృష్టికి రహదారుల మరమ్మతుల అంశం తీసుకొస్తున్నప్పటికీ స్పందన లేదన్నారు. కాశినాయన మండలం నరసాపురం నుంచి ఉప్పలూరు రహదారి, 13 కి.మీ పొడవు కలిగిన బద్వేల్ నుంచి బిమఠం రహదారి అధ్వాన్నంగా ఉన్నాయని, మనుషులు మొదలుకుని వాహనాలు వెళ్లడానికి తీవ్రఇబ్బందులు పడాల్సివస్తోందన్నారు. ఆర్‌టిపిపి గొట్టాల నుంచి పొగల స్థానంలో బూడిద వస్తోందని, ఫలితంగా గ్రామాల్లో దుర్భర వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏదేమైనా బాధ్యత కలిగిన ప్రజా ప్రతినిధులు జిల్లా, మండల పరిషత్, జిల్లా రివ్యూ కమిటీ సమావేశాలకు గైర్హాజరు కావడం ప్రజల అభీష్టాన్ని నిర్లక్ష్యం చేయడమేననడంలో సందేహం లేదు.

ఎస్‌పిలు బదిలీ

కడపకు సిద్ధార్థ కౌశల్, అన్నమయ్యకు కృష్ణారావు నియామకం

అన్నమయ్య జిల్లా నూతన ఎస్‌పి కృష్ణారావు

కడప జిల్లా నూతన ఎస్‌పి సిద్ధార్థ కౌశల్

ఎస్‌పి గాంగాధర్‌రావు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

కడప, అన్నమయ్య జిల్లాల ఎస్‌పిలు బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం మంగళవారం రాష్ట్రంలోని పలువురు ఐపిఎస్‌లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. కడప జిల్లా ఎస్‌పి కెకెఎన్.అన్బురాజన్ 2019 అక్టోబర్ 11 నుంచి సుమారు నాలుగేళ్లుగా పోలీస్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించారు. పోలీసు విధులకు సవాల్‌గా మారిన పంచాయతీ ఎన్నికల దగ్గర నుంచి ఎంపిటిసి, జడ్‌పిటిసి, ఎమ్మెల్సీ వంటి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ దగ్గర నుంచి నేటి వరకు ముఖ్యమంత్రి జిల్లాలో బాధ్యతలు నిర్వహించారు. 2024 సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఐపిఎస్‌ల బదిలీలు చేపట్టినట్లు తెలుస్తోంది. అన్బురాజన్ అనంతపురం జిల్లా ఎస్‌పిగా బదిలీ అయ్యారు. కడప జిల్లా నూతన ఎస్‌పిగా ఆక్టోపస్‌లో పనిచేస్తున్న సిద్ధార్థ కౌశల్‌ను నియమించింది. అన్నమయ్య జిల్లా ఎస్‌పి ఆర్.గంగాధర్‌రావు ఆర్నెళ్ల కిందటే బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఆయనను అతి తక్కువ కాలంలోనే అనంతపురం జిల్లా 14వ బెటాలియన్ కమాండెంట్‌గా బదిలీ చేసింది. ఆయన స్థానంలో ఎసిబి ఎస్‌పిగా పనిచేస్తున్న బొడ్డేపల్లి కృష్ణారావ్‌ను నియమించింది. వీరందరూ త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు.

ఎస్‌పి అన్బురాజన్

'సర్వేపల్లి' అందరికీ ఆదర్శం

- ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా

ప్రజాశక్తి - కడప

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శప్రాయుడని ఆయన ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్‌బాషా అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఉప ముఖ్యమంత్రి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్, వైస్ ప్రిన్సిపాల్ రమేష్ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కళాశాలలో తాను ముఖ్యఅతిథిగా రావడం తనకెంతో సంతోషంగా ఉందని చెప్పారు. తాను కూడా 1989 నుండి 1991 వరకు ఈ కళాశాలలోనే తాను డిగ్రీ పూర్తి చేశానని చెప్పారు. ఇదే కళాశాలకు నేను ముఖ్యఅతిథిగా రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తి నుంచి అంచలంచలుగా ఎదిగి ఈ దేశానికే రాష్ట్రపతిగా ఎదిగిన వ్యక్తి అని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని ప్రస్తుతం మనం ఎంత ఎత్తుకు ఎదిగినా కూడా ఆ ఘనత ఉపాధ్యాయులకే దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, కార్పొరేటర్ షేక్ మహమ్మద్ షఫీ, నాయకులు తోట కృష్ణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా

జాతీయ స్థాయి 'తేక్వాండో'లో పతకాలు

పోరుమామిళ్ల టౌన్ : జార్ఖండ్‌లోని రాంచిలో 14వ జాతీయ స్థాయి ఓపెన్ తేక్వాండో పోటీలు ఈనెల 2 నుంచి 4 వరకు మెగా స్పోర్ట్స్ కాంట్లక్స్‌ఖేల్‌గావ్‌లో నిర్వహించారు. కడప జిల్లా నుంచి 8 మంది తేక్వాండో క్రీడాకారులు పాల్గొని 2 రజత, 2 కాంస్య పతకాలు సాధించారని సెక్రటరీ మాస్టర్ నాయబ్ రసూల్ పేర్కొన్నారు. రజత పతకాలు ఎమ్.ముని ధర్మ తేజ రెడ్డి, ఎస్. సహిల్ సాధించగా కాంస్య పతకాలు ఎస్. మహమ్మద్ రఫీ బి. లక్ష్మీ రెడ్డి కైవసం చేసుకున్నారని చెప్పారు.

సమావేశంలో మాట్లాడుతున్న పాలగిరిశివ

ఒకటో డివిజన్ సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - కడప

కడప నగరం ఒకటవ డివిజన్‌లో సమస్యలు తక్షణం పరిష్కరించాలని, లేనిపక్షంలో కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని 1,2 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ కో-ఆర్డినేషన్ సభ్యులు మామిళ్ళ బాబు, కాంగ్రెస్ పార్టీ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు పాలగిరి శివ హెచ్చరించారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 1వ డివిజన్ కార్పొరేషన్ పరిధిలోని పాతకడపలో డ్రెయినేజీ వ్యవస్థ లేక మురుగునీరు రోడ్డుపైకి రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. బీసీ కాలనీకి పోయే దారిలో రోడ్లు కూడా లేవన్నారు. నిన్నటికి నిన్న విద్యుత్ వైరు తగిలి ఒక్క వ్యక్తి షాక్ కు గురై ప్రాణాపాయం నుండి తప్పించుకున్నారు అని అన్నారు. పేరుకే కార్పొరేషన్, అభివృద్ధి కి ఆమడ దూరం లో ఉండటం సిగ్గుచేటని వాపోయారు. ఇప్పటికైనా నగర పాలక సంస్థ అధికారులు స్పందించి సమస్యలను తక్షణం పరిష్కరించాలని లేనిపక్షంలో కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఘనంగా కృష్ణాష్టమి ముందస్తు వేడుకలు

ప్రజాశక్తి-కడప అర్బన్

హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న నారాయణ స్కూల్‌లో ప్రిన్సిపల్ గీతా ఆధ్వర్యంలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. పిల్లలు కృష్ణుడు, గోపికల వేషధారణతో అలరించారు. కార్యక్రమంలో విద్యార్థులు, స్కూల్ టీచర్లు, వైస్ ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

గురుకుల్ విద్యాపీఠ్ హైస్కూల్లో గురుపూజోత్సవం, కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎవిఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఎ. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ వీర కుమారి, సీఈవో ఎ.ఎల్ వివేకానంద, పల్లవి, ఎడి గీత, ఏవో ఆకాశ నందన్, ప్రిన్సిపల్ ముని చంద్ర, వైస్ ప్రిన్సిపల్ నరసింహ పాల్గొన్నారు.

కృష్ణుడి వేషధారణలో చిన్నారులు

నియామకపత్రాలు అందుకున్న అభ్యర్థులు

ఉద్యోగ కల్పనే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - బద్వేలు

నైపుణ్యత కల్గిన యువతకు ఉద్యోగ కల్పనే ప్రభుత్వ ధ్యేయమని ఆడా చైర్మన్ గురుమోహన్ పేర్కొన్నారు. స్థానిక శ్రీ రాచపూడి నాగభూషణం డిగ్రీ కళాశాలలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఇందులో దాదాపు 20 ప్రముఖ కంపెనీలు పాల్గొన్నాయి. ఈ జాబ్ మేళాలో దాదాపు 702 మంది నిరుద్యోగ యువత ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. వీరిలో దాదాపు 233 మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఏపీ ఎస్-ఎస్‌డిసి, కంపెనీ అధికారులు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనటువంటి అడా చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 100కు పైగా జాబ్ మేళాలు నిర్వహించామని జగనన్న ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 6 లక్షల మంది నిరుద్యోగ యువతకు సచివాలయ వ్యవస్థ ద్వారా, వాలంటరీ వ్యవస్థ ద్వారా, ఏపీపీఎస్సీ ద్వారా, ఇతర అన్ని శాఖల ద్వారా ప్రభుత్వ ఉద్యోగ అవకాశం కల్పించారని చెప్పారు. సగర కార్పొరేషన్ చైర్మన్ రమణమ్మ సీనయ్య మాట్లాడుతూ బద్వేల్ నాగభూషణం కళాశాలలో ఏపీ ఎస్ఎస్‌డిసి అధికారులు జాబ్ మేళాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. బద్వేల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాల స్వామి మాట్లాడుతూ కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు సింగసాని శివయ్య, ఆంధ్రప్రదేశ్ టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ అల్లా బకాష్, నాగభూషణం కళాశాల పరిపాలన అధికారి సాయి, ఎపిఎస్-ఎస్‌డిసి ప్లేస్‌మెంట్ ఆఫీసర్ శ్రీనివాసులు, కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ, కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ వినోద్ కుమార్, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన విజ్ఞాన శిక్షణ యాత్ర

చింతకొమ్మదిన్నె : డబ్ల్యూడిసి, పిఎం కెఎస్‌వై 2.0 జిల్లా నీటి యాజ మాన్య సంస్థ ఆర్థిక సాహకారంతో వారం రోజులు నిర్వహించిన విజ్ఞాన శిక్షణ యాత్ర మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా కెవికె సమన్వయకర్త డాక్టర్ వీరయ్య వ్యవసాయ విశ్వ విద్యాలయం తరపున రైతు సోదరులకు వివిధ విస్తరణ, పరిశోధన వంటి వాటిపై సూచనలు, సలహాలు శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయ పరిస్థితుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వీరపునాయుని పల్లె మండలంలోని పలు గ్రామాల రైతులు కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించి పుట్టగొడుగుల పెంపకం, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ కేంద్రం, వానపాముల ఎరువుల తయారీ కేంద్రం, ఉద్యాన పంటల నర్సరీ, గొర్రెల పెంపకం, పలు వ్యవసాయ ఉద్యానవన పంటల ప్రదర్శన క్షేత్రాలను సందర్శించినట్లు వారు తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త శ్రీనివాస ఆచారి, శాస్త్రవేత్తలు ప్రశాంతి, స్వామి చైతన్య, సాయి మహేశ్వరి, కళ్యాణి, శిల్పకళ, మహేష్ బాబు, స్వామి చైతన్య పాల్గొని ప్రసంగించారు.

సబ్‌స్టేషన్లలో ముందస్తు మరమ్మతులు చేపట్టాలి : ఎస్ఇ

ప్రజాశక్తి - కడప

విద్యుత్ వినియో గదారులకు అంతరయాలు లేని నాణ్యమైన విద్యుత్ సరఫరా అం దించేందుకు సబ్ స్టేషన్లలో ముందస్తు మరమ్మతలు చేయాలని జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఎస్.రమణ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం విద్యుత్ భవన్‌లోని తన ఛాంబర్‌లో ప్రొటెక్షన్ విభాగం అధికారులతో అంతరాయాలపై సమావేశం నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతతో అంతరాయాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వినియోగదారునికి అంతరాయాలు లేని విద్యుత్ అందించడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలియజేశారు. సబ్ స్టేషన్లలో సాంకేతిక సమస్యలను అధిగ మించాలని తెలియజేశారు. సమావేశంలో ప్రొటెక్షన్ ఇఇ, శ్రీనివాసులు, ఎడిఇలు, ఎఇలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విద్యుత్ ఎస్ఇ రమణ

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి

ప్రజాశక్తి - కడప

వైసిపి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా అన్నారు. మంగళవారం స్థానిక ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో వినికిడి యంత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ పేదలకు ఏ ఆరోగ్య సమస్యలున్నా తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కార చర్యలు ఉంటామని అన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ షేక్ మహమ్మద్ షఫీ, జహీర్, నాయకులు పస్తం అంజి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కేసులు ఉపసంహరించుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి కమలాపురం

ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ అండియా పత్రికా సంపాదకులపై బిజెపి ప్రభుత్వం పెట్టిన కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనూరు శ్రీనివాసులరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పత్రికా సంపాదకులపై బిజెపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు దిగిందని పేర్కొన్నారు. మణిపూర్ హింసపై తప్పుడు, కల్పిత, ప్రయోజిత కథనాలను వెలువరించారని ఆరోపిస్తూ వారిపై పోలీసు కేసులు నమోదుచేయడం దారుణమని వాపోయారు. మణిపూర్ హింసపై ఏర్పాటైన ఈజీఐ నిజనిర్ధారణ కమిటీ తన నివేదికను గత శనివారం మీడియాకు విడుదల చేసిందన్నారు. ప్రజాస్వామ్య ప్రభుత్వంగా తన విధులు నిర్వర్తించటంలో బీరేన్‌సింగ్ సర్కార్ విఫలమైంది. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

బైజూస్ జాతీయ టాలెంట్ హంట్ పరీక్ష

ప్రజాశక్తి - కడప అర్బన్

ఆకాష్ నేషనల్ టాలెంట్ హంట్ పరీక్ష అక్టోబర్ 7 నుంచి 15 వరకు నిర్వహిస్తున్నట్లు బైజూస్ సీనియర్ అసిస్టెంట్ డైరెక్టర్ విజయకుమార్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని బైజూస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకాష్ ఇన్‌స్టిట్యూట్ జాతీయ స్కాలర్షిప్ పరీక్ష 9, 10, 11, 12 తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 100 శాతం స్కాలర్షిప్, నగదు అవార్డులను అందించనున్నామని చెప్పారు. పరీక్ష ఆన్‌లైన్, ఆఫ్ లైన్ పద్ధతిలో ఉంటుందని తెలిపారు. వివిధ పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి నిపుణుల మార్గదర్శకత్వం, మెంటార్ షిప్ పొందవచ్చని తెలిపారు. 100 మంది విద్యార్థులను ఐదు రోజులపాటు అన్ని ఖర్చులతో కూడిన జాతీయ విజ్ఞాన యాత్రలో పాల్గొనే అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఆన్‌లైన్ పరీక్ష ప్రారంభానికి 3 రోజుల ముందు, ఆఫ్‌లైన్ పరీక్ష కు 7 రోజుల ముందు వరకు దరఖాస్తులు సమర్పించవచ్చని చెప్పారు. సమావేశంలో బైజూస్ రీజనల్ సేల్స్ గ్రోత్ హెడ్ భరత్ కుమార్, కడప బ్రాంచ్ హెడ్ నరసింహులు, ఆకాష్ ఎడ్యుకేషన్ సర్వీస్ లిమిటెడ్ సీఈవో అభిషేక్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న విజయకుమార్

కృష్ణాష్టమి వేడుకలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి- కమలాపురం

కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని రైల్వేగేటు సమీపాన ఉన్న శ్రీ రాధాకృష్ణ మందిరం ఏడవ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 7న నిర్వహించబోయే కృష్ణాష్టమి వేడుకలను జయప్రదం చేయాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తానరసింహారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఆలయంలో నిర్వహిస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పుత్తా మాట్లాడుతూ వార్షికోత్సవంలో భాగంగా 7న ఉదయం 5.30 గంటలకు సుప్రభాతంతో వేడుకలు ప్రారంభమవుతాయన్నారు. గోపూజ, మూలమూర్తికి అభిషేకం, సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం, కుంకుమార్చన, నక్షత్ర కుంభహారతి, వేదస్వస్తి, తీర్థప్రసాద వినియోగం ఉంటాయన్నారు. అలాగే ఎద్దులచే బండలాగుడు పోటీలు, మహిళలకు ముగ్గులు పోటీలు, అల్లేం గుండు,ఉట్టి కోట్టె తదితర పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు నగదు బహుమతి అందజేస్తామని చెప్పారు. .చిన్న పిల్లలతో శ్రీకృష్ణ వేషధారణలను చేపట్టిన వారికి బహుమతులు అందజేస్తామన్నారు. విచ్చేసిన భక్తులకు మధ్యాహ్నం అన్నదానం ఉంటుందన్నారు. వార్షికోత్సవ వేడుకలలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు పొంది కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వాసుదేవ రెడ్డి, దివాకర్ రెడ్డి, రాఘవరెడ్డి, మాజీ హాస్పిటల్ చైర్మెన్ జంపాల నరసింహారెడ్డి, శంకర్ రెడ్డి, మల్లేష్ రాయల్ పాల్గొన్నారు

మీడియా సమావేశంలో మాట్లాతుడున్న పుత్తా నరసింహారెడ్డి

న్యాయ సేవలపై అవగాహన

ప్రజాశక్తి- కడప

అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం నగరంలోని గాంధీనగర్ మున్సిపల్ హైస్కూల్‌లో బాలల సంరక్షణ కోసం స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2015, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సోదర భావం, దేశభక్తి మొదలగు అంశాల పైన న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి వివరించారు. స్టాల్స్ ఏర్పాటుచేసి పై అంశాల సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేసి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు, ఉప జిల్లా విద్యాశాఖ అధికారి, డిస్ట్రిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్, ఉపాధ్యాయులు, పారా లీగల్ వాలంటీర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. నల్సా (అసంఘటిత రంగంలోని కార్మికులకు న్యాయ సేవలు) పథకం 2015 పై కడప నగరం ఇండస్ట్రీ ప్రాంతంలోని శిరిడి సాయి ఎలక్ట్రికల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. పై అంశాల సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు.

ప్రజలను మోసం చేసిన జగన్ : టిడిపి

ప్రజాశక్తి - కడప అర్బన్

జగన్ వాగ్దానాలను బైబిల్, ఖురాన్, భగవత్ గీతతో పోల్చి అన్ని మతాలవారితో ఓట్లు వేపించుకుని అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ విమర్శించారు. మంగళవారం తన కార్యాలయం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 వైసిపి మేనిఫెస్టోలో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి చూపిస్తానని నమ్మబలికారని చెప్పారు. వారం రోజుల్లో సిపిఎస్ ను రద్దు చేస్తామని చెప్పి కొత్తగా జిపిఎస్ తీసుకొచ్చి ఉద్యోగులను ఘోరంగా మోసం చేశారన్నారు. ప్రతి సంవత్సరమూ జాబ్ క్యాలెండర్ విడుదల చేసి యువతకు 2,30,000 ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని చెప్పి ఘోరంగా మోసం చేశాడన్నారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిటీ ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, బిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు నాదిండ్ల దస్తగిరి, మైనారిటీ నాయకులు రూపన గుడి హుస్సేన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మన్నూర్ అక్బర్

ప్రజలకు, ప్రభుత్వానికి వారధులు పాత్రికేయులు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల మున్సిపల్ కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌కు పురపాలక 4వ వార్డు కౌన్సిలర్ కిషోర్ మంగళవారం ఎసి వితరణ చేశారు. మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి చేతుల మీదగా కిషోర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మారెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులు వివేక్, కృష్ణ కుమార్(కిట్టు), కోశాధికారి ఓం ప్రకాష్, సీనియర్ పాత్రికేయులు గంగిరెడ్డి, కమిటీ సభ్యులు సురేంద్ర, మురళి, జాకీర్, చిక్కని హరికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారిధిగా ఉంటూ సమస్యలను ఎప్పటికప్పుడు పత్రికలు, మీడియా ద్వారా తెలియజేస్తున్నారని పేర్కొన్నారు. ప్రెస్‌క్లబ్‌కు అవసరమైతే తమ సహకారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘ రాష్ట్ర డైరెక్టర్ అంబకపల్లి నారాయణస్వామి, శ్రీరంగనాథస్వామి మాజీ ఆలయ చైర్మన్ యర్వ వెంకటసుబ్బయ్య, సిద్దయ్య, చలపతి, కోడిగుడ్ల సంపత్ పాల్గొన్నారు.

ఎసిని అందిస్తున్న వరప్రసాద్, గంగాధర్‌రెడ్డి, కిషోర్

పంట నమోదుతో పలు ప్రయోజనాలు

ప్రజాశక్తి - వేంపల్లె

పంటల నమోదు చేసుకుంటే రైతులకు పలు ప్రయోజనాలు కలుగుతాయని ఎడిఎ అశోక్‌రెడ్డి సూచించారు. ఆయా గ్రామాల్లో పంటలను సాగు చేసిన రైతులు పంట నమోదును తప్పక చేయించుకోవాలని తెలి పారు. మండలంలోని రామిరెడ్డి పల్లి, ముత్తుకూరు గ్రామాల్లో మంగళవారం ఆయన సాగు చేసిన వేరు శనగ పంటను పరిశీలించారు. ఈ సం దర్భంగా ఎడిఎ మాట్లా డుతూ 2023 ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలకు రైతు భరోసా కేంద్రాల్లో పంట నమోదు చేస్తారని చెప్పారు. పంట నమోదు ప్రక్రియ తర్వాత విధిగా ఇకెవైసి చేయించుకోవాలని సూచించారు. రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు నాణ్యమైన ఎరువులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజేంద్రప్రసాద్, ఎఇఒలు, రైతులు పాల్గొన్నారు.

వేరుశనగ పంటను పరిశీలిస్తున్న ఎడిఎ అశోక్‌రెడ్డి

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - పెద్దముడియం

ఎడతెరిపి లేని వర్షాల కారణంగా గ్రామాల్లోని వీధుల్లో వర్షపు నీరు నిలిచి దోమలు ప్రబలే అవకాశం ఉందని, దీన్ని దృష్టిలో పెట్టుకుని గ్రామ పంచాయతీ కార్యదర్శులు క్రమం తప్పకుండా శానిటేషన్ నిర్వహించాలని ఎంపి డిఒ వెంకటరమణయ్య సూచించారు. గ్రామాల్లోని మురికి గుంటలు, మురుగు కాలువల వద్ద బ్లీచింగ్ పౌడర్ చల్లించి అబేట్, సోడియం హైపో క్లోరైడ్ రసాయనాలను పిచికారి చేయాలన్నారు. మంచినీటి ట్యాంకుల్లో పూడిక మురికి నీరు చేరకుండా మరమత్తులు ఉంటే వెంటనే పూర్తిచేయాలని కార్యదర్శులను ఆదేశించారు.

ఫ్లయాష్‌తో ప్రజలకు ఇక్కట్లు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండల పరిధిలోని ఆర్‌టిపిపి నుండి పలు సిమెంట్, ఇటుక పరిశ్రమలకు రవాణా అవుతున్న ఫ్లయాష్ వల్ల ప్రజలు అనేక ఇక్కట్లకు గురవుతున్నారని జడ్‌పిటిసి తమ్మిశెట్టి బాలయ్య తెలిపారు. కడప జిల్లా పరిషత్ కార్యాలయంలో మంగళవారం జెసి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కలమల, మాలెపాడు, వెంకటాపురం, పొట్లదుర్తి, చిలంకూరు, నిడిజివ్వి, ఎర్రగుంట్ల పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. టిప్పర్ల ద్వారా అధిక లోడుతో ఫ్లయాష్ రవాణా చేయడంతో రోడ్ల వెంబడి పడటంతో, తద్వారా ద్విచక్ర వాహనదారులకు తీవ్ర అసౌకర్యంగా ఉంటున్నారు. రోడ్లపై పడిన ఫ్లయాష్ గాలి వలన గ్రామాల్లోని ఇళ్లల్లోని ఆహార పదార్థాలపై పడుతోందని వివరించారు. తగు చర్యలు తీసుకోవాలని సభాముఖంగా జడ్‌పిటిసి అధికారులను కోరారు.

మాట్లాడుతున్న జడ్‌పిటిసి బాలయ్య

అంతర్జాతీయ సదస్సుకు ఆహ్వానం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మహాత్మా గాంధీ అంతర్రాష్ట్రీయ హిందీ విశ్వ విద్యాలయం మహా రాష్ట్రలోని వార్ధాలో నిర్వహించనున్న అంతర్జాతీయ రాజనీతి శాస్త్ర సదస్సుకు ఎర్రగుంట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తున్న డాక్టర్ చిమికల రామమోహన్‌రెడ్డికి ఆహ్వానం అందింది. ఆ మేరకు కళాశాల ప్రిన్సిపల్ రవికుమార్ తెలిపారు. రాజుపాలెం మండలం తొండలదిన్నె గ్రామానికి చెందిన ఆయన ప్రస్తుతం ఎర్రగుంట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. ఈనెల 9,10 తేదీల్లో జరిగే సదస్సులో 'ఒకే భూమి, ఒకే కుటుంబం-ఒకే భవిష్యత్తు' అనే అంశంపై ప్రసంగించనున్నట్లు తెలిపారు. తమ కళాశాల అధ్యాపకునికి ఆహ్వానం అందడం పట్ల రవికుమార్, అధ్యాపకులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయం

పులివెందుల రూరల్ : ప్రజాసంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని, దళితులను అన్ని విధాలా ఆదుకుంటున్నారని ఎపి రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ విక్టర్ పేర్కొన్నారు. మంగళవారం కడప జిల్లా పర్యటనలో భాగంగా పులివెందులకు వచ్చిన విక్టర్ ప్రసాద్‌ను మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ఘనంగా సత్కరించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్న విక్టర్ ప్రసాద్‌కు వైసిపి నాయకులు, ఎస్సీ సంఘ నాయకులు ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి జగన్ రెండవసారి కూడా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా విక్టర్ ప్రసాద్‌ను కొనసాగించడం అభినందనీయమని వరప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో 4వ వార్డ్ కౌన్సిలర్ కిషోర్ పాల్గొన్నారు.

ఆసక్తిగలవారిని గుర్తించాలి

పులివెందుల రూరల్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో క్రీడల పట్ల ఆసక్తిగల వారిని గుర్తించి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ అన్నారు. మంగళవారం ఆయన మునిసిపల్ కమిషనర్ వివి నరసింహారెడ్డితో కలిసి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తోందన్నారు. కార్యక్రమంలో పురపాలక సంఘం మేనేజర్ మునికుమార్, ఎఇ వీరేష్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

In the Court of the Senior Civil Judge: Dharmavaram
I.P.No.21/2016
Between:
T.Pulla Reddy ...Petitioner
And
M.Venkatanarayana Reddy and others ...Resondents
NOTICE TO RESPONDENT NO.17,18,19 &20
R17:P.Lakshmi Devi W/o Konda Reddy
R18:G.Lalitha Kumara W/o Narayana Reddy
R19:T.Sujatha W/o Ramesh Reddy
R20:P.Karunakara Reddy S/o Late Konda Reddy
All are R/at Bonala Village, Lingala Mandal, Kadapa Dist.
పై నెంబరు కేసులో రెస్పాండెంట్లు అయిన మీ పేరుకు 08-09-2023 వ తేదీన ఉదయం 10.30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరు కావలెను. లేనిచో పై కేసు మీ వ్యతిరేకంగా తీర్మానించబడును.
(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
పి.లక్ష్మినారాయణ, అడ్వకేట్
ధర్మవరం, సెల్:9848106576

సమాజ మార్గ నిర్దేశకులు గురువులే


కడప : సన్మాన కార్యక్రమంలో పిఒ ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-కడప సిటీ

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్టు ఆఫీసర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు . మంగళ వారం నగరంలోని ట్రంక్ రోడ్డులో ఉన్న మౌలానా ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో గురుపూజోత్సవాన్ని మౌలానా సొసైటీ ప్రెసిడెంట్ షేక్ అబ్దుల్ షబ్బీర్ ఆధ్వర్యంలో సేవలందిస్తున్న టీచర్లకు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా నందలూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పౌరశాస్త్ర అధ్యాపకులుగా అనకర్ల వసంతరావు విద్యారంగంలో దాదాపు 25 సంవత్సరాల నుంచి వివిధ ప్రాంతాలలో అనేకమంది విద్యార్థులకు దిశానిర్దేశం చేస్తూ, ఉత్తమ సేవలు అందించడం ప్రశంసనీయమన్నారు. అఉపాధ్యాయ వృత్తి చేస్తూ సంఘ సేవకులుగా కూడా సమాజంలో సేవలందిస్తున్నందుకు అభినందించారు. బిలాల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఉపాధ్యాయులు ఎం.డి అక్రమఖాన్ (నయీమొద్దీన్) గత 25 సంవత్సరాల నుండి విద్యారంగంలో ఉత్తమ సేవలు అందిస్తున్నందుకు వారికి కూడా ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు పాల్గొన్నారు. **పోరుమామిళ్ల టౌన్ :** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పోరుమామిళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి ప్రధానోపాధ్యాయులు రమేష్‌ను, కడప జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ సిబ్బంది సన్మానించింది. బ్యాంకు సిబ్బంది సన్మానించడం చాలా సంతోషంగా ఉందని హెడ్మాస్టర్ రమేష్ అన్నారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ వి. నవీన్ కుమార్, సూపర్‌వైజర్ కె. కృష్ణారెడ్డి, సిఇఒ ఆర్. నరేష్, బ్యాంకు సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **కలసపాడు :** స్థానిక సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు ఆటల పోటీలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం చిత్రా ప్రభావతి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. **చింతాకొమ్మదిన్నె :** స్థానిక అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి, సాక్షాత్కారం పుస్తక రచయిత, బయనపల్లె ఎస్‌వి హై స్కూల్ విశ్రాంత ఉపాధ్యాయుడు కెవి రమణారెడ్డి, కళాశాల హెచ్‌ఎస్‌ఎస్ శశి కుమార్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. **వల్లూరు :** పుల్లారెడ్డపేట ప్రాథమిక పాఠశాలలో గురుపూజ్యోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంఇఒ లిల్లేమ్మ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులను ఆమె సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని లత, ఏకలవ్య ఫౌండేషన్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, చలపతి, ప్రాజెక్ట్ కో- ఆర్డినేటర్ నరేష్, సుబ్బయ్య, బాలాజీ, ఐశ్వర్య, శివారెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు. **కడప అర్బన్ :** హెలెన్ కెల్లర్ బదిలీలో ఉన్నత పాఠశాల, జూనియర్, డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. కరస్పాండెంట్ డాక్టర్ పి. దౌలత్ ఖాన్, ప్రిన్సిపల్ ఎం. మసూద బేగం రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శిక్షణలో ఉన్న ఉపాధ్యాయులు బదిర విద్యార్థులు పాల్గొన్నారు. **బద్వేలు :** మున్సిపాలిటీ పరిధిలోని చిన్నకేశంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఉమాకాంత్, పాఠశాల సహాయకులు పి.సుబ్రహ్మణ్యం, ఆర్. వెంకటసుబ్బయ్యలను ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించి సన్మానం చేశారు. కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ మాదన విజయకుమార్, ఉపాధ్యాయులు టి.వి.సుబ్బారావు, టి.పెంచలయ్య, సుబ్బరాయుడు, ఎస్.వరలక్ష్మి, ఎస్.గౌస్ బాషా, రామ మోహన్ పాల్గొన్నారు. **వేంపల్లె :** సమాజ మార్గ నిర్దేశకులు గురువులేనని ఉషాకిరణ్ కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి, శ్రీచైతన్య పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం ఆయా పాఠశాలల్లో వేర్వేరుగా గురుపూజోత్సవం నిర్వహించారు. ముందుగా సరస్వతి చిత్రపటానికి, సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి నివాళులర్పించారు. జిల్లా పరిషత్ బాలుర, బాలికల, నారాయణ, శ్రీనివాస పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాల కరస్పాండెంట్లు రమణారెడ్డి, చక్రపాణిరెడ్డిని పదవ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులు సత్కరించారు. పాఠశాల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. **ఖాజీపేట :** మండల పరిధిలోని కొత్త నెల్లూరు సమీపంలోని బీరం శ్రీధర్‌రెడ్డి పాఠశాలలో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా విద్యా సంస్థల చైర్మన్ బీరం సుబ్బారెడ్డి, చైర్‌పర్సన్ సరస్వతమ్మ హాజరయ్యారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించి ఆయన సేవలను కొనియాడారు. పాఠశాల డైరెక్టర్ బీరం స్వాతి శ్రీకాంత్ మాట్లాడారు. ఉపాధ్యాయులను పూజించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సభను అలరింప చేశారు. కార్యక్రమంలో బీరం పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత, కళాశాల ప్రిన్సిపల్ హేమ్‌చందర్, ఉపాధ్యాయులు, పిఇటిలు పాల్గొన్నారు. **ముద్దనూరు :** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రధానోపాధ్యాయులు రాజబాబు ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవరెడ్డి, రామసుబ్బమ్మ, మాబు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** ఉపాధ్యాయులు భవిష్యత్తుకు మార్గదర్శకులని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి తెలిపారు స్థానిక బాలాజీ హైస్కూల్ కరస్పాండెంట్ దీప్తి నిఖిలరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ఉపాధ్యాయ దినోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 34 సంవత్సరాల బాలాజీ హైస్కూల్ తాలూకా, గ్రామీణస్థాయిలో 590 మార్కులు సాధించడం గర్వించదగ్గ విషయమన్నారు. ఉపాధ్యాయుల కృషిని అభినందించాలన్నారు. 20 ఏళ్లపైగా ఒకే స్కూల్లో పనిచేసే ఉపాధ్యాయ బృందం 15 మంది ఉన్నారంటే అది పాఠశాల చేసుకున్న అదృష్టమన్నారు. గౌతమి ఇంజనీరింగ్ కాలేజీ డైరెక్టర్ నాగూర్, ఎఒ సుబ్రమణ్యం, బాలాజీ హైస్కూల్ ఫౌండర్ బైరెడ్డి రవీంద్రారెడ్డి, పాఠశాల ఎఒ కెవివి ప్రసాద్‌రెడ్డి, భరత్‌కుమార్, ఖాసీం ప్రసంగించారు. సీనియర్ ఉపాధ్యాయులను ఎమ్మెల్సీ సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సత్యానందం, ప్రసాద్, నాగరాజు, హృషికేశవాచారి, బాషా, సంపూర్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **చాపాడు :** ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైందని చిన్నగురువలూరు శ్రీస్వామి వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ నాగేశ్వర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం సందర్భంగా గురుపూజోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను సన్మానించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని స్థానిక ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన చిన్నారుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. విద్యార్థులు గురువుల ఆశీర్వాదం తీసుకున్నారు. కార్యక్రమంలో సిబిఐటి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీనివాస్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బి.రవీంద్ర, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు :** ఇన్నర్ వీల్ క్లబ్ కార్యదర్శి ఉషారాణి ఆధ్వర్యంలో మంగళవారం వసంతపేటలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యరాలు విద్యావతి ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయుడు రవిశంకర్ సేవలను గుర్తించి సన్మానం చేశారు. పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో కోశాధికారి అనూరాధ, సభ్యులు కళ్యాణి, సవిత, లక్ష్మీదేవి, స్నేహ, వరుణ్ పాల్గొన్నారు. **ఎర్రగుంట్ల :** పట్టణ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (మెయిన్ స్కూల్)లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పధానోపాధ్యాయులు సుబ్బిరెడ్డి మాట్లాడారు. అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న సీనియర్ ఉపాధ్యాయురాలు లీలావతమ్మను ఘనంగా సన్మానించారు. కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సర్వేశ్వరి, సుధారాణి, రమణారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు. **పులివెందుల రూరల్ :** పట్టణంలోని పాత ఎమ్మెల్యే కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లయ్ డైరెక్టర్ హాల్ గంగాధర్‌రెడ్డి వైఎస్ఆర్‌టిఎఫ్ వెంకటనాథ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రఘునాథరెడ్డితో కలిసి విశ్రాంత ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. పులివెందుల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గోటూరు చిన్నప్ప ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్ర వైద్య విభాగం కార్యదర్శి డాక్టర్ వైయస్ అభిషేక్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విశ్రాంత ఉపాధ్యాయులను డాక్టర్ వైయస్ అభిషేక్‌రెడ్డి, చైర్మన్ చిన్నప్ప, ఇన్‌ఛార్జి జెడి శ్రీకాంత్‌రెడ్డి, ఎడి ఆజాద్, వైస్ చైర్మన్ సర్వోత్తమ్‌రెడ్డి, హార్టికల్చర్ ఆఫీసర్ రాఘవేంద్రారెడ్డి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నూర బాషా సంఘం అధ్యక్షుడు రసూల్, జె.సి.ఎస్.ఇన్‌ఛార్జి చంద్రమౌళి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ అంబకపల్లి నారాయణ స్వామి, కౌన్సిలర్ కిషోర్, సిద్దయ్య., పద్మనాభరెడ్డి, రవి, మధుసూదన్‌రెడ్డి, మూర్తి, సంపత్, నాగరాజు, వెంకటసుబ్బయ్య, ఫక్రుద్దీన్, చలపతి, శేఖర్, గంగిరెడ్డి, నాయుడు, బాషా, కుల్లాయప్ప పాల్గొన్నారు.

కడప : రాధాకృష్ణన్‌కు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

వల్లూరు : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఇఒ

ఖాజీపేట : బీరంశ్రీధర్‌రెడ్డి పాఠశాలలో విద్యార్థులు, యాజమాన్యం

రైతు సమస్యలపై స్పందించకపోతే ధర్నా

మాట్లాడుతున్న బిటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

రైతు సమస్యలపై వైసిపి ప్రభుత్వం స్పందించకపోతే రెవిన్యూ కార్యాలయాల వద్ద రైతులతో కలిసి ధర్నాలు చేపడతామని టిడిపి పులివెందుల ఇన్‌ఛార్జి బిటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి హెచ్చరించారు. స్థానిక నిమ్మకాయల దర్బార్ అతిథిగృహ ఆవరణలో మంగళవారం బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంపై ముఖ్య నేతలతో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి రైతులను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఖరీఫ్‌లో వర్షాలు లేక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను, ప్రజలను పట్టించుకోకుండా సిఎం లండన్‌కు వెళ్లారని ఎద్దేవా చేశారు. రానున్న అయిదు రోజుల్లో ప్రభుత్వం రైతులను పట్టించుకోకపోతే పులివెందుల నియోజకవర్గంలోని తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నా చేస్తామని ఆయన హెచ్చరించారు. టిడిపి ఆదేశాలు మేరకు బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రతి కార్యకర్త విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, నిమ్మకాయల దర్బార్, జయచంద్రారెడ్డి, బాలస్వామిరెడ్డి, రఘునాథ్‌రెడ్డి, రామగంగిరెడ్డి, ఆర్‌వి రమేష్, పూల అల్లాబకష్, రాజారావు, జగన్నాథరెడ్డి, వెంకటస్వామి, శేషారెడ్డి, మహమ్మద్ ఇనాయతుల్లా, డక్కా రమేష్, జబిబుల్లా, వీరబద్ర, నిమ్మకాయల షాకీర్, గోగుల మల్లికార్జున, మహబూబ్ షరీఫ్, గోటూరు నాగభూషణం, ఈశ్వరయ్య, మడక శ్రీనివాసులు, బాలకృష్ణారెడ్డి, పిపి చెంద్రాయుడు, గోగుల మారుతి పాల్గొన్నారు.

చెరువులను నింపి భూగర్భ జలాలను పెంచాలి : రెడ్యం

ఖాజీపేట : రాజోలి జలాశయాన్ని 2.95 టిఎంసి సామర్థ్యంతో నిర్మిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, నేటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రెండు శిలాఫలకాలు వేసి, వాటిని పూర్తి చేయలేదన్నారు. ఈ ఫలితంగా కెసి కెనాల్ ఆయికట్టుకు ఈ దుస్థితి దాపురించిందని టిడిపి రాష్ట్ర మాజీ కార్య నిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి విమర్శించారు. మండలంలోని దుంపలగట్టు గ్రామ ఆయన స్వగృహంలో మంగళవారం రెడ్యం విలేకరులతో మాట్లాడుతూ.. రాజోలి జలాశయాన్ని తక్షణం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. వర్షపు నీటితోనైనా కెసి కెనాల్ కింద చెరువులను నింపాలన్నారు. తద్వారా భూగర్భ జలాశయాలు పెరుగుతాయన్నారు. కర్నూలు జిల్లాలో కెసి ఆయకట్టుకు ఆరుతడి పంటలకు నీటిని విడుదల చేశారని తెలిపారు. నిబంధనల ప్రకారం కడప కర్నూలు జిల్లాలకు 2:1 నిష్పత్తి ప్రకారం నీరు ఇవ్వాల్సి ఉండగా కడప జిల్లాకు నీరు ఇవ్వకుండా విస్మరించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని కెసి కెనాల్ ఎస్ఇ రెడ్డి శేఖర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లానని, సమా వేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఎస్ఇ హామీ ఇచ్చినట్లు తెలి పారు.

డాక్టర్ పురుషోత్తమరెడ్డికి నివాళులర్పిస్తున్న వైఎస్ అభిషేక్‌రెడ్డి

ప్రజా సేవకులు పురుషోత్తమరెడ్డి

పులివెందుల టౌన్ : అంధ బంధువు, ప్రజాసేవకుడు వైద్య నిపుణులు పురుషోత్తమరెడ్డి అని వైయస్ అభిషేక్‌రెడ్డి కొనియాడారు. పురుషోత్తమరెడ్డి వర్ధంతి సందర్భంగా మంగళవారం ముద్దనూరు రోడ్డులోని విభిన్నప్రతిభావంతుల కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం పురుషోత్తమరెడ్డి మనవరాలు డాక్టర్ వింధ్య సమకూర్చిన గృహోపకరణాలను విభిన్న ప్రతిభావంతులకు పంపిణీ చేశారు. ముందుగా డిగ్రీ కాలేజీ రోడ్డులోని వైయస్ సమాధుల తోటలో డాక్టర్ పురుషోత్తమరెడ్డి సమా ధికి ఆయన కుమారుడు వైఎస్ థామస్‌రెడ్డి, ప్రముఖ పారి శ్రామికవేత్త వైఎస్ ప్రకాష్‌రెడ్డి, ఫిలిప్, ఖేల్కర్, సాంబయ్య పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. జ్ఞాపకార్థ కూటమిలో సీఎస్ఐ చర్చి ఫాదర్ ఆనందరావు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో విభిన్నప్రతిభావంతుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, బ్రదర్ రఘుకర్, యూత్ నాయకులు నానీ, యోహాన్, మహి, సునీల్, జగదీష్ పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

నా పేరు కనపర్తి సుజాత. నేను మా ఊరు మొండ్రు పాలెం నుండి కలసపాడు టౌన్ వస్తుండగా మార్గ మధ్యలో నా పాస్ పోర్ట్ పోయినది. నా పాస్ పోర్ట్ నెం.W1068247. ఈ నెంబరు గల పాస్ పోర్ట్ దొరికినచో ఈ క్రింద తెలిపిన అడ్రస్ కు చేర్చగలరు.

కనపర్తి సుజాత W/o కనపర్తి జానయ్య
4/121A,మొండ్రు పాలెం, చింతలపల్లె పంచాయతీ, కలసపాడు మండలం
సెల్ - 7981414251

పార్టీలకతీతంగా అర్హులందరికీ పింఛన్లు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

రాజకీయపార్టీల కతీతంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులందరికీ పింఛన్ అందజేస్తున్నారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మంగళ వారం నూతన పింఛన్ లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్తగా మండలానికి మొత్తం గాను 665 మందికి వివిధ రకాల పింఛన్లు మంజూరు అయ్యాయన్నారు. గత ప్రభుత్వంలో పింఛన్ తీసుకోవాలంటే ఎవరో ఒకరు లబ్ధి దారుడు మరణిస్తే కానీ ఇచ్చేవారు కాదన్నారు. జన్మభూమి కమిటీల ద్వారా ఎన్నో అవకతవకలు జరుగుతుండేవన్నారు. కార్యక్రమంలో ఎంపిపి సాన బోయిన శేఖర్ యాదవ్, వైస్ ఎంపిపి దస్తగిరి రెడ్డి, మండల కన్వీనర్ మార్తల ఓబుల్‌రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, మండల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి - చక్రాయపేట

శాశ్వత అన్నదాన పథకానికి పులివెందుల పట్టణం అంకాలమ్మ గూడూరు వాస్తవ్యులు కటికరెడ్డి రామచంద్రారెడ్డి, సరస్వతమ్మ దంపతులు (వైయస్ భాస్కర్‌రెడ్డి వియ్యంకులు) రూ. 1,00,116 విరాళం ఇచ్చినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుందరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ముకుందరెడ్డి మాట్లా డుతూ నిత్య అన్నదాన కార్యక్రమానికి విరాళాలు అందించిన దాతలకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతాభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు కేసరిస్వామి రాజస్వామి పాల్గొన్నారు.

ఆలయ అసిస్టెంట్‌కు నగదు అందిస్తున్న దాతలు

యానాది కాలనీపై అక్రమార్కుల కన్ను

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండలంలోని చిలమకూరు గ్రామ యానాది కాలనీపై అక్రమార్కులు కన్ను వేసి ఆక్రమించుకుంటున్నారంటూ కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. యానాది కాలనీలో దాదాపు 50 కుటుంబాలున్నాయని తెలిపారు. అప్పట్లో ప్రభుత్వం సర్వేనెంబర్ 700-2బిలో 2.5 ఎకరాల స్థలాన్ని యానాది కాలనీకి కేటాయించినట్లు తెలిపారు. కాలనీకి సంబంధించి పట్టాలను కూడా మంజూరు చేసినట్లు తెలిపారు. ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఆ ఇళ్లు పలు దశల్లో ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఇరుపక్కన ఉన్న భూమి యజమానులు యానాది కాలనీకి ఉన్న నెంబర్ రాళ్లను తొలగించి, కాలనీ స్థలంలో రేకుల షెడ్డు ఏర్పాటు చేశారని తెలిపారు. ఆ స్థలాన్ని సర్వే చేయించి నివాసితులకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్వేష్ ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్దార్ నాగేశ్వరరావుకు వినతి పత్రం సమర్పించారు.

తహశీల్దార్‌కు వినతిపత్రమిస్తున్న యానాది కాలనీవాసులు

గర్భిణులకు అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

రక్తహీనత ఉండే గర్భిణులకు అవగాహన కల్పించాలని కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం జరిగిన ఆశా కార్యకర్తల సమావేశంలో వైద్యాధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. పౌష్టికాహార లోపాన్ని తొలగించే లక్ష్యంతో పోషన్ మహా మాసోత్సవాన్ని ప్రభుత్వం నిర్వహి స్తోంద న్నారు. వర్షాలు పడుతున్నందున ఆరోగ్య పరమైన జాగ్రత్తలు పాటించాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, సీజనల్ వ్యాధులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఇ శోభరాణి, సూపర్ వైజర్ బిఎ వరప్రసాద్, చంద్రకళ, సిహెచ్‌ఒలు, హెల్త్ అసిస్టెంట్స్, మహిళా ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ హనీఫ్ బాబా

మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవి పరామర్శ

ప్రజాశక్తి - చక్రాయపేట

మండలంలోని మహదేవపల్లె మాజీ సర్పంచు గుంటికాడ గంగన్న కుమారుడు శ్రీనివాసులు బైపాస్ సర్జరీ చేసుకోవడంతో మంగళవారం పులివెందుల టిడిపి ఇన్‌ఛార్జి బిటెక్ రవి పరామర్శించారు. బొజ్జవాండ్లపల్లె కానాల గంగిరెడ్డి, తాటికుంట్ల మహదేవరెడ్డి, మహాదేవపల్లి ఎస్సీ కాలనీలో రవితోపాటు మండల ఇన్‌ఛార్జి తాళ్లపల్లి మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు ఇంటికి వెళ్లారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి పట్టణ అశోక్ కుమార్, మాజీ సర్పంచు సుబ్బరామయ్య, రామాంజల్‌రెడ్డి, బీటీ పల్లె అమర, శంకరయ్య, పూర్ణ, అమర, నాగేంద్ర, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి

పులివెందుల రూరల్ : పట్టణంలో ముదునూరు రోడ్డులో మగసాల పెద్దక్క(52) అనే మహిళ విద్యుదాఘాతంతో మృతి చెందింది. రోటరీపురంలో నివాసం ఉంటున్న పెద్దక్క బతుకుదెరువు కోసం ముద్దనూరు రోడ్‌లో చిన్న బంకు పెట్టుకుని జీవ నం సాగిస్తోంది. రోజు లాగే మంగళవారం కూడా బంకు లోకి వెళ్లేందుకు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభం పట్టుకొని వెళుతుండగా విద్యుదాఘాతానికి గురైంది. స్థానికులు వెంటనే ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే పెద్దక్క మృతి చెందింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. అనంతరం మతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆమె కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు.

మృతి చెందిన పెద్దక్క

IN THE COURT OF THE 2ND ADDITIONAL JUNIOR CIVIL JUDGE: KADAPA
E.P.No. 150 of 2023
in
O.S.No. 291 of 2021

Between:
Dasari Obedu, Son of late Dasari Obaiah, aged about 36 years, Business, Hindu, resident of D.No.4/46, Pullareddypeta, Vallur Mandal, Kadapa District, now residing at D.No.1/160, Yerramukkapalli, Kadapa City and District.
...Petitioner-D.Hr.
And
Nyazi Ayub Khan, Son of Nyazi Vazeer Khan, aged about 46 years, Muslim, Business, resident of D.No.46/108-15-13, Sattar Colony, Kagithala penta, Kadapa City and District, now residing at D.No.1/140, Yerramukkapalli, Kadapa City and District. **...Respondent-J.Dr.**

NOTICE TO RESPONDENT-J.DR.

Please take notice that the petitioner/D.Hr. has filed the above E.P. against you for recovery of E.P. amount, case stands posted for your appearance either personally or through an advocate at 10.30 A.M on 16.10.2023 before the said Court and if you fail to appear, matter will be decided exparte.

G.UDAYA KUMAR, B.A., B.L.
Advocate for the petitioner-D.Hr,
Kadapa City. Cell: 9440318738.